www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 7 ఫిబ్రవరి 2025

5

అన్నమయ్య

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-వాల్మీకిపురం

శ్రీ షిరిడిసాయి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 75 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. వీరిలో 28 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు డాక్టర్ చైతన్య తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ చైతన్య

జడ్పి చైర్మన్‌కు పదవీ గండం?

- కడప ఎంపీని కలిసిన జడ్పిటిసిలు

- జగన్ దృష్టికి తీసుకెళ్లిన అవినాష్

- జడ్పి మీటింగ్ అనంతరం కీలక పరిణామాలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా పరిషత్ చైర్మన్ జేష్టాది శారదకు పదవీ గండం ఏర్పడనుంది. ఇటీవల ఆరుగురు వైసిపి జడ్పిటిసిలు చైర్మన్ శారదను కలవనున్నట్లు సమాచారం ఇచ్చినప్పటికీ ఖాతరు చేయకుండా వెళ్లిపోవడంతో మనస్తాపానికి గురైనట్లు సమాచారం. సదరు జడ్పిటిసిలు చైర్మన్ వ్యవహార సరళిని సీరియస్‌గా తీసుకుని వైసిపి జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథరెడ్డి, కడప ఎంపీ వైఎస్. అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎంపీ స్పందించి జడ్పిటిసిలు అందరూ రావద్దని, ఐదారుగురు మాత్రమే రావాలని సూచించడంతో ఆరుగురు జడ్పిటిసిలు మాత్రమే వెళ్లి కలిసి చైర్మన్‌ను మార్చాలని పట్టుబట్టినట్లు సమాచారం. ఎంపీ స్పందిస్తూ వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వ్యవహారాన్ని తీసుకెళ్తానని హామీనిచ్చినట్లు తెలిసింది. గురువారం జడ్పి చైర్మన్ అభ్యర్థి మార్పునకు సంబంధించిన విషయమై జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.

రేసులో ముగ్గురు...

జడ్పి చైర్మన్ స్థానానికి ముగ్గురు జడ్పిటిసిలు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. చింతకొమ్మదిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజనేయరెడ్డి, బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి రామగోవిందరెడ్డి, మరో బిసి అభ్యర్థి పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది. నాలుగు నెలల కిందట రామగోవిందరెడ్డి పేరును అధిష్టానం ఖరారు చేసిన సంగతి తెలిసిందే. గత ఏడాది డిసెంబర్‌లో రెగ్యులర్ జడ్పి చైర్మన్ స్థానానికి నోటిఫికేషన్ ఇవ్వాల్సిన ఉంది. ఉద్దేశ పూర్వకంగానే నోటిఫికేషన్ ఇవ్వని నేపథ్యంలో వైసిపి నాయకత్వంలో ఊగిసలాట నెలకొంది. వైసిపి జడ్పిటిసిలు రోడ్డుకెక్కి అవకాశాల్ని భంగ పరుచుకోవడం సరికాదనే ఉద్దేశంతో మిన్నకుండి పోయినట్లు తెలుస్తోంది. జడ్పి చైర్మన్ వ్యవహార సరళి నేపథ్యంలో ఆమెను మార్పు చేయాలని తాజాగా పట్టుబట్టినట్లు తెలుస్తోంది.

మార్చితే సరే...

జడ్పి చైర్మన్ శారదను మార్చితే సరేనని, మార్చకపోతే అసమ్మతినే అస్త్రంగా దినదిన గండం నూరేళ్ల ఆయుష్షు తరహాలో వ్యవహారం ఉంటుందనే వాదన వినిపిస్తోంది. ఎనిమిది మంది జడ్పిటిసిలు జారిపోయిన నేపథ్యంలో మరికొందరు జారిపోయే అవకాశాలు ఉన్నాయనడంలో సందేహం లేదు. వైసిపి అధిష్టానం చైర్మన్‌ను మార్చేందుకు మొగ్గు చూపే అవకాశాలు ఉన్నాయనే విశ్లేషణలు ఉన్నాయి. ఎనిమిది నెలలుగా ఎస్సీ అభ్యర్థి చైర్మన్ పగ్గాలు చేపట్టారని, మిగిలిన కాలాన్ని తమకు ఇవ్వాలని బిసి అభ్యర్థులు పట్టుబడుతున్నట్లు సమాచారం. జగన్ సమీప బంధువు, చింతకొమ్మదిన్నె జడ్పిటిసి నరేన్ రామాంజనేయరెడ్డి, ఆర్నెళ్ల కిందట బి.మఠం జడ్పిటిసి రామగోవిందరెడ్డిని వైసిపి అధిష్టానం ఎంపిక చేసిన నేపథ్యంలో చైర్మన్‌గిరీ ఎవరికి దక్కుతుందోనే ఉత్కంఠ నెలకొంది.

ఉమ్మడి జిల్లాకు సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు

- దిగువగోవిందపల్లిలో 300, చింతకుంటలో 200 మెగావాట్లు

- మంత్రివర్గ సమావేశంలో ఆమోదం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప జిల్లాలో పలు సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులను ఏర్పాటు ప్రతిపాదనలకు మంత్రివర్గ సమావేశం ఆమోదించింది. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన విజయవాడలో నిర్వహించిన కేబినెట్ మీటింగ్‌లో సోలార్, పునరుజ్జీవ ఇంధన ప్రాజెక్టుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కడప జిల్లాలోని దిగువగోవిందపల్లిలో సాయిల్ ఎంహెచ్‌పి-2 ప్రయివేటు లిమిటెడ్ సంస్థ 300 మెగావాట్లు సామర్థ్యం కలిగిన సోలార్ ఎనర్జీ ప్రాజెక్టును, పునరుజ్జీవ ఇంధన విభాగంలో కడప రెన్యువబుల్ ప్రయివేటు లిమిటెడ్ సంస్థ క్లీన్‌ఎనర్జీ, కడప జిల్లాలో 300 మెగావాట్ల ప్రాజెక్టును ఏర్పాటు చేయడానికి అనుమతించింది. అన్నమయ్య జిల్లాలోని చింతకుంట గ్రామీణ ప్రాంతాల్లో మెగా ఇంజినీరింగ్ సంస్థ 200 మెగావాట్లు సామర్థ్యం కలిగిన ఇంధన ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. 2014-2019 టిడిపి హయాంలోని నీరు-చెట్టు పథకంలో అక్రమాలకు పాల్పడిన పలువురు ఇంజినీరింగ్ అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణా చర్యలను నిలుపుదల చేసింది.కడప జిల్లాలోని ఇరిగేషన్ రెగ్యులర్ విభాగంలో 120 పనులు, మైనర్ ఇరిగేషన్ విభాగాల పరిధిలో 140 పనులు వెరసి మొత్తం 260 నీరూ-చెట్టు పనుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని వైసిపి హయాంలో విజిలెన్స్ తనిఖీల్లో తేలిన సంగతి తెలిసిందే. ఉభయ జిల్లాలోని పలువురు ఇరిగేషన్ ఇంజినీర్లపై తీసుకోవాల్సిన డిసిప్లనరీ యాక్షన్ మినహాయించడంతో కడప, అన్నమయ్య జిల్లాకు చెందిన పలువురు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ దగ్గర నుంచి డివిజన్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీరింగ్ అధికారులకు ఉపశమనం లభించినట్లు అయిందనడంలో స దేహం లేదు.

'ఉర్దూ' పాఠశాలల బలోపేతానికి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్

- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్

ప్రజాశక్తి - రాయచోటి

నూతన విద్యా విధానం-2024 ఆధారంగా ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ 117ను పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ.షరీఫ్‌ని కలిసి విన్నవించినట్లు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జాబిర్ తెలిపారు. స్థానిక మార్కెట్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ప్రభుత్వ సలహాదారు ఎం.ఎ.షరీఫ్‌ను కలిసి ఉర్దూ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాబిర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులు 117 ప్రకారం శాస్త్రీయ బద్ధంగా ఒకటి నుండి ఐదు తరగతులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలలో విలీనం చేశారన్నారు. దీని కారణంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యారని చెప్పారు. ఈ విషయంపై పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు అనేక పోరాటాలు చేశారని పేర్కొన్నారు. ఈ ఆందోళనను దృష్టిలో ఉంచుకొని 117ను రద్దుచేసి ఆ ఉత్తర్వు స్థానంలో నూతనంగా నిబంధనలను రూపొందించే ప్రక్రియ చేపట్టిందన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా విద్యాశాఖ చేసిన ప్రతిపాదన కారణంగా మైనర్ మీడియా అయిన ఉర్దూ పాఠశాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలలకు ప్రస్తుతం విద్యాశాఖ రూపొందిస్తున్న నిబంధనల నుంచి మినహాయింపులు ఇచ్చి వాటిని బలోపేతం చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలలన్నింటినీ ఒకటి నుండి ఐదు తరగతులు గల బేసిక్ ప్రాథమిక పాఠశాలలుగా నిర్వహించాలన్నారు. విద్యార్థుల సంఖ్యను బట్టి మూడు, నాలుగు, ఐదు తరగతులను సమీప పాఠశాలలకు తంలించే ప్రక్రియ నుండి ఉర్దూ మీడియం పాఠశాలలను మినహాయించాలని చెప్పారు. ప్రాథమికోన్నత పాఠశాలల 6, 7, 8 తరగతుల విద్యార్థుల సంఖ్య 60 కంటే తక్కువ ఉన్న కారణంగా ఆయా తరగతులను సమీప తెలుగు మీడియం ఉన్నత పాఠశాలలో విలీనం చేయకుండా వాటిని ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలలు గానే కొనసాగించాలని చెప్పారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలనారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దావూద్, వీరబల్లి మండలం ప్రధాన కార్యదర్శి అమీనుల్లా పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ప్రగతే పి-4 పాలసీ లక్ష్యం : కలెక్టర్

విసిలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా సున్నా పేదరికం-పి4 పాలసీకి అనుగుణంగా నియోజక వర్గస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం విజయవాడ నుంచి సున్నా పేదరికం-పి4 విధానం మరియు నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్రణాళికల తయారీ, కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు, సర్వే అంశాలపై ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విసికి రాయచోటి కలెక్టరేట్ నుండి కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జెసి ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి4 పాలసీ రూపొందించడానికి తీసుకోవాలిన్న అంశాలు, జిల్లాలలో చేపట్టాల్సిన చర్యలు తదితరాలపై సమావేశంలో పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ప్రభుత్వం ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ శనివారం నుంచి ప్రభుత్వ, ప్రయివేటు, ప్రజల భాగస్వామ్యంతో (పి4 పాలసీపై) ప్రజలు స్టేక్ హోల్డర్స్ నుంచి ఆన్‌లైన్ ద్వారా అభిప్రాయాలు సేకరిస్తామన్నారు. ఆ అభిప్రాయాలు అన్నింటిని క్రోడీకరించి ఇంకా ఏదైనా మెరుగుపరచాల్సిన అంశాలు ఉంటే చేర్చి ఉగాదినాడు స్వర్ణాంధ్ర విజన్ ప్రణాళిక మొదటి సూత్రమైన సున్నా పేదరికం సాధనకు పి4 పాలసీ అమలు చేయాలని ముఖ్యమంత్రి సంకల్పించారన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ సూక్ష్మస్థాయిలో అమలు కావాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశం. గ్రామ స్థాయి పంచాయతీ మండల డివిజన్ జిల్లా స్థాయి వరకు ప్రణాళిక రూపొందించాలన్నది ప్రధాన ఉద్దేశం. దారిద్యరేఖకు దిగువనన్న 20 శాతం కుటుంబాలను అభివృద్ధి చేయడానికి ప్రతి నియోజకవర్గానికి ఒక విజన్ కార్యాచరణ ఉండాలి. రాష్ట్రంలో పేదరికం నిర్మూలించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఈ క్రమంలో విజన్ ప్రణాళిక ఎంత త్వరగా కార్యరూపంలోకి తేవాలి, అందుకు కావాల్సిన ప్రణాళిక, తగిన విధంగా సెట్ అప్, ఏ రకమైన మానవ వనరులు ఉండాలి, ఎలా చేయాలి వీటన్నిటికీ సంబంధించి ఒక స్పష్టమైన అవగాహనకు రావాలన్నారు. పేదరికంలో క్రింద ఉన్న 20 శాతం కుటుంబాలను ఎలా గుర్తించగలగాలి, నియోజకవర్గ ప్రణాళికల రూపకల్పన, అందులో పొందుపరచాల్సిన అంశాలు వాటిని ఏ విధంగా అమలు చేయాలి అందుకు గల సాధ్యసాధ్యాయులు పర్యవేక్షణ తదితరాలలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు కోసం భూముల గుర్తింపు వేగవంతం చేయాలని కలెక్టర్లకు సూచించారు. జిల్లాలలో జరుగుతున్న ఎంఎస్ఎంఇ సర్వే ప్రగతిపై సమీక్షించారు. 86 శాతంతో అన్నమయ్య జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానం ఉండడంపై అభినందించారు. సర్వే పూర్తి చేయడానికి తగు సూచనలు జారీ చేశారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పేదరికం నిర్మూలనకు ప్రభుత్వ ఆశయాలకనుగుణంగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. విసిలో ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జారీ చేసిన ఆదేశాలను అమలు చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం ప్రతి మండలంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను గుర్తించాలని సూచించారు. ఎంఎస్ఎంఇ సర్వే త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఈ విసిలో డిఆర్ఓ మధుసూదన్‌రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

ఉద్యోగ నియామకాల్లో 'సాయి' విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి - రాయచోటి

పట్టణంలోని శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న ఉద్యోగ నియామకాల్లో సత్తాచాటారు. బెంగుళూరు డీకోడింగ్ ల్యాబ్స్ సంస్థ గురువారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారని శ్రీసాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. డీ కోడింగ్ ల్యాబ్స్ డైరెక్టర్ రవి శాస్త్రి, హెచ్‌ఆర్ మేనేజర్ వినోద్ కుమార్ హాజరై ఐటి రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష , గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఐటిరంగం ఉద్వాసన రంగాన్ని అధిగమించి తిరిగి నియామకాల జోరు అందుకుంటుందని వివరించారు. సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో కళాశాల నుంచి ఐదుగురు విద్యార్థులు కె.సాత్విక, ఎం.మనీషా, సి.వెన్నెల, వి.సాయి ప్రసన్న, వై.అమర్నాథ్‌రెడ్డి ప్రతిభ కనబరిచి సాఫ్ట్‌వేర్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి రూ.4 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికీ ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పోటీ పరీక్షల ప్రతిభ కనపరచడానికి అవసరమయ్యే అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

వైసిపికి యువతే ప్రధాన బలం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

నియోజకవర్గంలో వైసిపి యువజన విభాగాన్ని బలోపేతం చేయాలని సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. ఇటీవల నియోజకవర్గం వైసిపి యూత్ కన్వీనర్‌గా నియమితులైన హర్షవర్ధన్‌రెడ్డి గురువారం నిస్సార్ అహమ్మద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిస్సార్ మాట్లాడుతూ వైసిపికి యువతే ప్రధాన బలమని, మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డి పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో యువజన విభాగాన్ని హర్షవర్ధన్ రెడ్డి సమర్థవంతంగా ముందుకు నడిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడిగా ఎంపిక చేసిన నిస్సార్ అహమ్మద్, జగన్మోహన్‌రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో నిమ్మనపల్లి జడ్పిటిసి రమణారెడ్డి, మదనపల్లి మండల కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి, మున్సిపల్ కౌన్సిలర్ నరేంద్ర, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఈశ్వర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ బాబు, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు బి.ఎ.ఖాజా పాల్గొన్నారు.

జగన్ పగటి కలలు మానుకోవాలి

- టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికారి ప్రతినిధి ఆర్‌జె

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి త్వరలోనే 2.0 జగన్‌ని చూస్తారని ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఒక అవకాశం ఇచ్చినందుకే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. పోలవరం, అమరావతి, విశాఖ రైల్వేజోన్, విశాఖ స్టీల్ ప్లాంట్ తదితర ప్రధాన అంశాలను పక్కన పెట్టేసి రాష్ట్రాభివృద్ధిని 20 ఏళ్ల వెనక్కి నెట్టారని పేర్కొన్నారు. వైసిపి పాలనలో సర్వం కోల్పోయిన రాష్ట్రాన్ని సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చక్కదిద్దుతున్నారన్నారు. రాష్ట్రంలో గుంతలమయంగా మారిన రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. మదనపల్లి ఇన్‌చార్జి నిస్సార్ అహమ్మద్ చల్లవారిపల్లెలో నిర్వహించిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వైసిపి కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తూ, అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలు లాంటి విష సంస్కృతి వైసిపికే చెల్లుతుందన్నారు. క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం అని, ఆ దిశగా నడుచుకోవాలని సిఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో మదనవల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుస్తోందని, విమర్శలు చేసే ముందు వాస్తవాలు గ్రహిస్తే మంచిదని హితవు పలికారు.

వైవీయూ అకడమిక్ అఫైర్స్ డీన్‌గా చంద్ర ఓబుల్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్ : వైవీయూ డీన్‌గా విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర ఆచార్యులు పి.చంద్ర ఓబుల్‌రెడ్డిని నియమించారు. గురువారం విశ్వవిద్యాలయంలోని విసి చాంబర్‌లో ఆచార్య చంద్ర ఓబుల్‌రెడ్డికి విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ప్రిన్సిపల్ ఎస్.రఘునాథరెడ్డితో కలసి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఇదివరకు ఈ స్థానంలో పనిచేసిన కెమిస్ట్రీ విభాగం ప్రొఫెసర్ ఎ.జి. దాము ఉద్యోగ కాలం పూర్తికావడంతో ఈ నూతన నియామకం చేపట్టారు. కార్యక్రమంలో ఆచార్య టి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ గ్రహీతకు విసి ప్రశంస

ప్రజాశక్తి - కడప అర్బన్ : వైవీయూ ఉర్దూశాఖ అకడమిక్ కన్సల్టెంట్ డాక్టర్ నజిమున్నీసానాజ్‌ను విసి ఆచార్య కె.కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ రఘునాథరెడ్డి, శాఖాధిపతి ఆచార్య కె.రియాజున్నీసా అభినందించారు. డాక్టర్ నజి ముస్నీసానాజ్ 'దిల్లీ ఉర్దూ వరల్డ్ లిటరేసీ ఫోరం బెజ్మీ సుర్కిల్ ఆదాబ్ ఇంటర్నేషనల్ సయ్యద్ అబ్దుల్ హమీద్' సంస్థ నుంచి ఇటీవల గోల్డ్ మెడల్‌ను అందుకున్నారు. ఈమె రచించిన రెండు పుస్తకాలు, వ్యాసాలు ఆ సంస్థ స్టడీ చేసి బంగారు పతకం అందజేశారు. రచయితగా, కవిగా ఉర్దూ సాహిత్యంలో రాణిస్తున్నందుకు అధికారులు, సహ అధ్యాపకులు ఆమెను ప్రశంసించారు.

ఉద్యోగులకు పురస్కారాలిస్తున్న డిఎం నిర్మల

ఆర్‌టిసి అభివృద్ధికి ఇంధన పొదుపు అవసరం

- పీలేరు డిపో మేనేజర్ నిర్మల

ప్రజాశక్తి-పీలేరు

ప్రజా రవాణా సంస్థ ఆర్థికాభివృద్ధికి ఆ ఇంధన పొదుపుతో పాటు ఇపికె సాధించడం చాలా అవసరమని పీలేరు ఆర్‌టిసి డిపో ఇన్‌ఛార్జి మేనేజర్ నిర్మల తెలిపారు. స్థానిక ఆర్‌టిసి గ్యారేజీలో గురువారం పీలేరు డిపో పరిధిలోని ఆదర్శ ఉద్యోగులకు అభినందన సభ నిర్వహించారు. జనవరిలో అత్యధిక ఇంధన పొదుపు సాధించి ప్రథమ స్థానం సాధించిన వి.ఎర్రయ్యకు రూ.500, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎం.మహేశ్వర్‌కు రూ.300 నగదు బహుమతులను గెలుచుకున్నారు. అధిక ఇపికె సాధించిన ఇద్దరు కండక్టర్లకు, ఒక టిమ్ము డ్రైవర్‌కు పురస్కారాలు ప్రదానం చేశారు. పురస్కారాలు అందుకున్న వారిలో 47.56 శాతం ఇపికె సాధించిన కండక్టర్ పి.మస్తాన్, 40.83 శాతం ఇపికె సాధించిన ఎస్.హరిబాబు, 48.21 శాతం ఇపికె సాధించిన టిమ్స్ డ్రైవర్ పి.పురుషోత్తం ఉన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ మేనేజర్ సుబ్బమ్మ, బివిఎస్ఎమ్ బాబు నాయక్, ఎంఎఫ్ హరినాథ్‌రెడ్డి, సుబ్బరామయ్య, సివి రమణ, సూపర్వైజర్లు, మెకానిక్‌లు, డ్రైవర్లు పాల్గొన్నారు.

అర్ధరాత్రి వరకు హోటళ్లకు అనుమతిపై హర్షం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

రాష్ట్రంలో అర్ధరాత్రి 12 గంటల వరకు హోటళ్లు తెరుచుకునే అవకాశం కల్పిస్తామని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించడం హర్షణీయమని తాజ్ హోటల్ గ్రూప్స్ యజమాని పరాన్ ఖాదర్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ హోటల్స్ అసోసియేషన్ (ఎపిహెచ్ఎ) కార్యనిర్వాహక కమిటీ రెండు రోజుల సమావేశంలో మంత్రి పాల్గొని ప్రకటన చేశారని పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధికి, హోటళ్ల రంగానికి సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ ఊతమిస్తారని తెలిపారు. పర్యాటక రంగాన్ని పరిశ్రమలు తీసుకొచ్చి హోటళ్లకు విద్యుత్, ఇతర రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రి కందుల దుర్గేష్ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

- మండల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాషా దిశానిర్దేశం చేశారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబల్లి రెడ్డెమ్మ ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామాలలో డ్రెయినేజీలు, వీధిదీపాలు, సిమెంటు రోడ్లు, తాగునీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని, అందుకు తగిన కార్యాచరణ రూపొందించాలన్నారు. ప్రస్తుతం నిధులు కొరత ఉన్నప్పటికి, అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు. వివిధ శాఖలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పూర్తిచేసి పురోగతి సాధించాలన్నారు. వచ్చే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖాధికారులు పూర్తిస్థాయి ప్రగతి నివేదికతో రావాలని సూచించారు. ఎంపిపి రెడ్డెమ్మ మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఇప్పటికే మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేయడం జరిగిందని, ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ తాజ్ మస్రూర్, మండల వ్యవసాయాధికారి నాగప్రసాద్, ఎంఇఒ ప్రభాకర్‌రెడ్డి, ఇఒపిఆర్‌డి సుకూర్, పంచాయతీ కార్యదర్శులు, వైస్ ఎంపిపిలు రమణ, నందిని తాజ్, వెలుగు చంద్ర, సర్పంచ్‌లు సిద్ధల దీవ

ప్రజాశక్తి
www.prajasakti.com

'ఎపిజిబి'ని కడపలోనే కొనసాగించాలి : డిసిసి

ప్రజాశక్తి - కడప

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడపలోని కొనసాగించాలని డిసిసి అధ్యక్షఉలు ఎన్.డి. విజయ జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉన్న బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని కడప నుంచి అమరావతికి తరలించొద్దు అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు రైతులకు, కర్షకులకు,మధ్యతగతి ఖాతాదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని చెప్పారు. కరవు, పీడిత ,వెనుక బడిన ప్రాంతమైన కడపలో బ్యాంకు ఉనికి, ప్రాంతీయ అభివృద్ధికి కీలకంగా మారిందన్నారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకుగా కడపలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేశారన్నారు. ఇప్పుడు 43 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను 28 కుదింపులో భాగంగా కడపలో ఉన్న ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించాలని చూస్తోందని, ఆలోచనలను విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

9న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని ఎస్‌బివిడి సభ క్రీడా మైదానంలో ఆదివారం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్‌వి అరవింద ఆస్పత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి యువ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సంబంధిత వ్యాధులతో బాధ పడేవారు, వృద్ధులు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య శిబిరంలో ఉచిత మందులతో పాటు అవసరమైన వారికి కంటి ఆపరేషన్ కూడా చేస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ఉచిత భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యశిబిరానికి వచ్చే వారు ఆధార్‌కార్డును తప్పనిసరిగా తీసుక రావాలని సూచించారు.

ఎస్‌సిలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-సుండుపల్లి

ఎస్‌సిలకు కూడా సబ్సిడీ రుణాలు మంజూరు చేసి స్వయం ఉపాధిని చూపించాలని ప్రజా సంఘాల సమైక్య అధ్యక్షులు సుబ్బరామయ్య పేర్కొన్నారు. గురు వారం ఆయన విలేకర్లతో మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసి, ఒసిబిలకు మాత్రమే సబ్సిడీ రుణాలను మంజూరు చేసిందని అన్నారు. దళితులకు మాత్రం ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఇంతవరకు సబ్సిడీ రుణాలు విడుదల చేయలేదని అన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఇంకా దళితులు వెనబడే ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా ఎటువంటి లబ్ధి చేకూరలేదని అన్నారు.ఈ ప్రభుత్వంలోనైనా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు పొంది ఆర్థికంగా ఉపాధి పొందవచ్చనే దళిత నిరుద్యోగులకు నిరాశే మిగిలిందని అన్నారు. బిసిలకు రుణాలు మంజూరు చేసిన ప్రభుత్వం ఎస్‌సిలకు ఎందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి దళితుల ఆర్థికాభివృద్ధి తోడ్పాటునివ్వాలని కోరారు. కార్యక్రమం లో ప్రజాసంఘాల నాయకులు, దళిత నాయకులు పాల్గొన్నారు.

మల్లయ్య కొండను సందర్శిస్తున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మహాశివరాత్రి పర్వదినాన ఉత్సవాలకు మల్లయ్య కొండకు వచ్చే భక్తులకు అన్ని విధాల మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మల్లయ్య కొండన్న సందర్శించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఇఒ మునిరాజకు ఫోన్ ద్వారా సూచించారు. భక్తులకు అన్నదాన ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు తదితర అంశాలపై స్థానిక నాయకులతో చర్చించారు. ఆయన వెంట వైసిపి ఎంపిపి కరీం, మెడికల్ షాప్ నారాయణరెడ్డి, రామ్మూర్తి, జై నారాయణ రెడ్డి, మల్లికార్జున పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగదును అందజేస్తున్న కండక్టర్ మురళీధర్

నిజాయితీ చాటుకున్న ఆర్‌టిసి కండక్టర్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మానవత్వం నీతి నిజాయితీలు మంటగలిసిపోతున్న నేటి సమాజంలో ఆర్‌టిసి బస్సు కండక్టర్ తన నిజాయితీని చాటుకున్నారు. గురువారం రాజంపేట-కడప బస్సు సర్వీసులో చిన్నపరెడ్డి అనే ప్రయాణికుడు రూ.1.50 లక్షలు నగదు పోగొట్టుకోగా ఎన్.మురళీధర్ అను బస్సు కండక్టర్ ఆ నగదును జాగ్రత్తగా తీసి ఉంచి డిపో మేనేజర్ రమణయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రయాణికుడికి అందజేశారు. డిపో మేనేజర్ రమణయ్య తో పాటు ఆర్‌టిసి సిబ్బంది కండక్టర్ మురళీధర్ నిజాయితీని ప్రశంసించారు.

పిటిఎం ఎస్‌ఐగా హరిహరప్రసాద్

ప్రజాశక్తి-బి.కొత్తకోట



తంబళ్లపల్లి నియోజకవర్గం, పెద్దతిప్ప సముద్రం ఎస్‌ఐగా హరి హరప్రసాద్ గురువారం బాధ్యతలు చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మండలంలో నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధా న్యతను ఇస్తామని చెప్పారు. ప్రజలు అల్లర్లు, గొడవలు, అసాంఘిక కార్యక లాపాలకు దూరంగా ఉండాలని సూచిం చారు. ప్రజలకు ఏ ఆపద వచ్చిన వెంటనే పోలీసు వారిని సంప్రదించాలని తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు నూతన ఎస్‌ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

మైనార్టీ సబ్సిడీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -గాలివీడు

మండలానికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి మైనార్టీ సంక్షేమం కోసం మైనార్టీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ సిఎ జవహర్‌బాబు పేర్కొన్నారు. జిల్లా నుంచి మైనార్టీ ముస్లిం, క్రిస్టియన్ అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. లక్ష రూపాయల నుంచి రూ.5లక్షల వరకు రుణాలు మంజూరు చేస్తారని, 50 శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. వివరాల కోసం ఎంపిడిఒ కార్యాలయంలో సంప్రదించవచ్చని సూచించారు.

ప్రకటన

అన్నమయ్య జిల్లా కలికిరి మండలం గుట్టపాలెం గ్రామం కాస్పాలో వెలసి యుండు శ్రీశ్రీశ్రీ పాలేటమ్మా దేవాలయంను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయూటకు ఏవైనా అభ్యంతరాలు ఉన్న ఏడలా ఈ ప్రకటన వెలువడిన 7రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరు.

శశికుమార్
దేవాదాయ ఇన్‌స్పెక్టర్

గుంతల మయం...గుండెల్లో భయం

- వాహనదారులకు తప్పని ఇబ్బందులు
- మరమ్మతులు చేయించాలని వేడుకోలు

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రమైన గాలివీడు పట్టణంలోని రాయచోటి-కదిరి ప్రధాన రహదారిలోని ఫక్కీరరెడ్డిపల్లె వెళ్లే రోడ్డు గుంతలమయంగా ఉండటంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ సచివాలయం, గ్రంథాలయం, స్టేట్ బ్యాంక్ శాఖ, తపాలా కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు ఈరోడ్డు నుంచే వెళ్లాలి. 20 ఏళ్ల క్రితం వేసిన రోడ్డు గుంతలమయమై రోడ్డుపై కంకర తేలి ప్రమాదాలకు నిలయంగా మారిందని వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి, నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ మిట్టపల్లి మధుసూదనరెడ్డి, మాజీ ఎంపిపి మిట్టపల్లి అరుణమ్మ, ప్రస్తుత సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి కూడా వారు నివాసమున్న పక్కీ రారెడ్డిపల్లికి ఈ రోడ్డు ద్వారానే వెళ్ళాలని అన్నారు. ద్విచక్రవాహన దారులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలతో పాటు వాహ నాలకు మరమ్మతులకు గురవుతున్నాయని వాపోయారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి పక్కీరారెడ్డిగారిపల్లికి వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



గుంతలమయంగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రోడ్డు

తూకాల్లో వ్యత్యాసం లేకుండా చూడాలి : జెసి

చౌకదుకాణంలో వివరాలు సేకరిస్తున్న జెసి ఆదర్శరాజేంద్రన్

ప్రజాశక్తి-రామాపురం

పేద ప్రజల అందించే రేషన్ బియ్యంలో తూకాలు వ్యత్యాసం లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. మండలంలోని చిట్వూరు పంచా యతీ పాలన్నగారిపల్లె షాప్ నెంబర్ 1137029 చౌక దుకాణాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. షాపుకు ఎన్ని క్వింటాళ్ల బియ్యం వస్తాయి, ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, ఇప్పటికీ ఎంతమందికి పంపిణీ చేశారు, మిగిలి ఉన్న స్టాక్ ఎంత ఉందని అడిగి తెలుసు కున్నారు. పంపిణీ సమయంలో లబ్ధిదారులకు తూకాలు సక్రంగా ఇస్తు న్నారా లేదా అని తహశీల్దార్ రామాంజనేయులును అడిగి తెలుసు కున్నారు. పాఠశాల లకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం, కందిబేడలు సకాలంలో సక్రమంగా పంపిణీ చేస్తు న్నారా లేదా అని అరా తీశారు. జెసి వెంట లక్కిరెడ్డిపల్లి విఆర్ఒలు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

నియోజకవర్గం అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని టోల్‌గేట్ సెంటర్ సమీపంలో ఎస్ఎఎస్ఎ చర్చి కాంపౌండ్ వద్ద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి యువ నాయకులు ముక్కా సాయి వికాస్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు. **చిట్వేలి :**గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పంచాయతీ కేంద్రమైన నక్కలపల్లిలో గురువారం సిమెంటు రోడ్డు పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని విస్మరించిందని అన్నారు. రోడ్డు, విద్యుత్, సిసిరోడ్లు లేక గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామీణాభివృద్ధికి శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీధర్, సాయివికాస్‌రెడ్డిలను గ్రామీణ ప్రజలు పూల మాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నక్కలపల్లి సర్పంచ్ మద్దిన రాములమ్మ, రాజుకుంట సర్పంచ్ గుత్తి నర్సిం హులు, టిడిపి నాయకులు కట్టా గిరినాయుడు, మద్దిన చంద్రమోహన్, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు : రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీధర్

సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలి : సిఐ

వాహనాలను తనిఖీ చేస్తున్న సిఐ గురునాథ

ప్రజాశక్తి-కలకడ

వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని కలకడ సిఐ గురునాథ పేర్కొన్నారు. మండలంలోని బాట వారిపల్లె సమీపంలో ఉన్న హంద్రీ-నీవా కాలవ సమీపంలో వాహ నాలను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ తనిఖీలలో భాగంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహ నదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన రికార్డులు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, లేకుంటే అపరాధ రుసుములు విధించడం జరుగుతుందన్నారు. వాహనాలు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని, వాహనాలకు సంబంధించిన రికా ర్డులు పూర్తిస్థాయిలో ఉండాలని పొల్యూషన్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని, తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఫోర్ వీలర్ నడిపే వారికి ఉండాలని సూచించినట్టు తెలిపారు.ఈ తనిఖీలలో ఎస్ఐ రామాంజనేయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-పుల్లంపేట

ఓబులవారిపల్లి మండల పరిధిలోని మంగంపేట ఎపిఎండిసి పబ్లిక్ స్కూల్‌లో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎపిఎండిసి పబ్లిక్ స్కూల్‌లో స్కావెంజర్స్, హౌస్ కీపర్ గత మూడు సంవత్సరాల నుంచి సిబ్బందిని పని చేయించుకుని మూడు నెలల జీతం అడిగినందుకు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఉషోదయ ఎడ్యుకేషన్ ట్రస్ట్ యాజమాన్యం పదిమంది సబ్ స్టాఫ్‌ను తొలగించడం దారుణమన్నారు. నెల రోజుల నుంచి ఆందోళన చేస్తున్న ప్రిన్సిపల్, ఎపిఎండిసి సిపిఒ, ఎండి గానీ స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. దళితులు, బిసిలు, గిరిజనులుగా ఉన్నటువంటి శ్రామిక మహిళలు కష్టజీవులు పనిచేస్తే తప్ప పొట్ట నింపుకునే పరిస్థితి లేని నిరుపేదలని రోడ్డున పడేయడం సరికాదన్నారు. కాంట్రాక్టర్ మహేష్ గతంలో ఇక్కడ పనిచేసిన కార్మికుల పిఎఫ్, ఇఎస్ఐ డబ్బులు స్వాహా చేశారని గుర్తు చేశారు. ఇప్పటికీ పని చేస్తున్న వారికి పిఎఫ్ స్లిప్పులు అడిగితే సమాధానం ఇవ్వడం లేదని తెలిపారు. యాజమాన్యం వాటా కట్టకుండా కార్మికులను దగ్గరే కడుతున్నారని అన్నారు. ఇది చట్ట వ్యతిరేకమని పేర్కొన్నారు. ఇటువంటి కాంట్రాక్టర్‌కు ఎలా అగ్రిమెంట్ చేశారని యాజమాన్యంను ప్రశ్నించారు. పాఠశాలను కనీస నిబంధనలు పాటించని కాంట్రాక్టర్‌ని తక్షణమే బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ స్టాఫ్ ని, 40 మంది చేయాల్సిన పనిని 20 మంది చేత చేయాలని ఒత్తిడి చేస్తూ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం వారికి మధ్యాహ్నం భోజనం పెట్టకుండా కడుపు మాడుస్తున్నారని అన్నారు. ఇది యాజమాన్యం పైశాచికత్వం అని పేర్కొన్నారు. సబ్ స్టాఫ్ సమస్యలు పరిష్కరించకుంటే అందరితో కలిసి సమ్మె చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యానికి ఇప్పటికే నోటీసు అందించామని తెలిపారు.

కబడ్డీ పోటీలో బాలికల జట్టు

తుది దశకు చేరిన క్రీడాపోటీలు

- ఆకట్టుకుంటున్న విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో నిర్వహిస్తున్న 11వ క్రీడ, సాసంస్కృతిక, సాహిత్య పోటీలు తుదిదశకు చేరాయి. విసి డాక్టర్ కే.గోపాల్ ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు, సర్టిఫికెట్లు పంపిణీ చేస్తారు. ఈ పోటీల్లో భాగంగా శుక్రవారం కబడీ, బాడ్మింటన్, త్రోబాల్, వాలిబాల్, టేబుల్ టెన్నిస్ పోటీలు, పరుగు, హైజంప్ పోటీలు నిర్వహించనున్నారు. అనంతరాజుపేట బాలుర, బాలికల జట్లు కబడ్డీ పోటీల్లో ఫైనల్‌కి చేరాయి. బాడ్మింటన్ బాలికల జట్టు విజేతగా నిలిచింది. బాలుర వాలీబాల్, బాలికల త్రోబాల్‌లో విజేతగా నిలిచాయి. బాలికల హైజంప్‌లో ఎస్.లక్ష్మి హరిక(సీఎస్ పురం), ఎల్. అనూష (వీఆర్‌గూడెం), ఎ.లక్ష్మి (పార్వతిపురం) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. బాలుర డిస్కస్‌లో రాహుల్ (వీఆర్‌గూడెం), శరత్ చంద్ర(తాడిపత్రి), పృథ్వీ రాజ్(పార్వతిపురం) మొదటి మూడు స్థానాలు సాధించారు. 400 మీ బాలుర పరుగులో సిద్ధార్థ, అనిల్‌కుమార్(వీఆర్‌గూడెం), సాగర్(అనంతరాజుపేట), బాలికల 400 మీ పరుగులో యమున, అనుష (వీఆర్‌గూడెం), ఎం. సమీర (అనంతరాజుపేట) మొదటి మూడు స్థానాలు పొందారు.

మానవత్వం చాటుకున్న మంత్రి 'మండిపల్లి'

- అనాథను ఆస్పత్రికి తరలింపు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లె

సుభాన్‌బాషాను ఆస్పత్రికి తరలిస్తున్న టీడీపి నాయకులు

మండలంలోని లక్కిరెడ్డిపల్లె పట్టణ పరిసర ప్రాంతంలో షేక్ సుభాన్‌బాషా అనే వ్యక్తి అనాథగా తిరుగుతుండేవాడు. కాలుకు తీవ్రగా యమై నడవలేని పరిస్థితిలో ఒక చెట్టు కింద కూర్చొని ఉండటంతో ఓ వ్యక్తి ఫొటో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. సోషల్ మీడియాలో వచ్చిన ఫొటోను చూసిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చలించిపోయారు. వెంటనే చెట్టు కింద పడి ఉన్న సుభాన్ బాషాకు మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలని మండల నాయకులకు విజయవాడ నుంచి ఫోన్ ద్వారా సూచించారు. వెంటనే లక్కిరెడ్డిపల్లె మండల నాయకులు మదన్ అంబులెన్స్ పిలిపించి అతనిని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లి మెరుగైన వైద్యం అందించి అన్ని వసతులు కల్పించారు.

చేపల చెరువులకు వేలం పాటను నిర్వహిస్తున్న అధికారులు

చేపల చెరువుల వేలంలో రూ.1.63 లక్షలు ఆదాయం

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాచవేటివారిపల్లె పంచాయతీ పరిధిలోని 14 చెరువులకు చేపల ఫల సాయానికై బహిరంగ వేలం పాటను సర్పంచ్ సుబ్రమణ్యం అధ్యక్షతన, ఇఒపిఆర్‌డి చలపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించగా రూ.1.63 లక్షలు ఆదాయం సమకూరినట్లు పంచాయతీ కార్యదర్శి మారెప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు పంచాయతీలోని చెరువులకు నీరు చేరడంతో, చేపల ఫలసాయానికై ప్రభుత్వం బహిరంగ వేలం పాటను నిర్వహించిందన్నారు. ఇందులో పెద్ద చెరువును ఏ.మహేష్ రూ.43 వేలకు, ఎర్రచెరువును సుధాకర్‌నాయుడు రూ.30 వేలకు, కొత్తచెరువును ఎం.చంద్రశేఖర రూ.22,500లకు, తేరకాని చెరువును ఆర్.జే.వెంకటేష్ రూ.21వేలుకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎర్ర చెరువు, తేరకాని చెరువు, పంచాయతీలోని చెక్ డాముల నీటి కాలువలకు సొంత నిధులతో మరమ్మతులు చేయించి, పంచాయతీ అభివృద్ధికి తమ వంతు సహకరించిన ఆర్.జె వెంకటేష్, సుధాకర్ నాయుడుకు సభ్యులు గౌరవ పాటతో చెరువులను అప్పగించారని అన్నారు. చేపల చెరువుల వేలం ద్వారా రూ.1.63 లక్షలు పంచాయతీకి ఆదాయం సమకూరిందన్నారు. ఈ ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ఉపయోగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి చలపతిరావు, సర్పంచు సుబ్రమణ్యం, ఉప సర్పంచు ఫాతిమాబీ, పంచాయతీ కార్యదర్శి మారప్ప, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

9న రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-నందలూరు

అల్ హాది వెల్ఫేర్, హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో కువైట్ ప్రవాస నందలూరు యూత్ సహకారంతో ఆదివారం నందలూరు బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహం వద్ద మెగా వైద్య రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఇబ్రహీం, అన్నమయ్య జిల్లా ప్రెసిడెంట్ సయ్యద్ నజీర్, జిల్లా సలహాదారుడు షేక్ కరిముల్లా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరంలో చిన్న పిల్లలకు, వయోవృద్ధులకు, కంటి సమస్యలకు, కీళ్ల సమస్యలకు, కిడ్నీ సంబంధిత సమస్యలకు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పరీక్షలతో పాటు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో కడపకు చెందిన ప్రముఖ కీళ్ల వైద్యు లు డాక్టర్ జహంగీర్, కంటి వైద్యులు డాక్టర్ ఆసిఫ్, చిన్నపిల్లల స్పెషలిస్ట్ సయ్యద్ ఫరూక్ హుస్సేన్, మధుమేహ సమస్యలకు డాక్టర్ జయభాస్కరరావు, కిడ్నీ సంబంధిత వైద్యులు డాక్టర్ సతీష్ రెడ్డి, ఎండి డాక్టర్ రబ్బాని పర్య వేక్షణలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా మం దులతో పాటు వైద్యుల సూచన మేరకు ఇసిజి వంటి పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు.

మహిళలను కించపరిస్తే సహించం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

జనసేన వీర మహిళలను కించపరిస్తే సహించేది లేదని జనసేన నేత కోలాటం హరి పేర్కొ న్నారు. జనసేన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు యల్లటూరు శ్రీనివాసరాజు సూచనల మేరకు యల్ల టూరు భవన్‌లో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ సుం డుపల్లె మండలంలో జనసేన వీర మహిళ రెడ్డిరాణిపై వైసిపి నేత రామస్వామి రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయ డంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వైసీపీ నేత రామస్వామి రెడ్డి జనసేన వీరమహిళ రెడ్డిరాణికి బహి రంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి వీర మహిళలను కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్యపు పందిరిపై ఊరేగిన శ్రీవారు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కోసవారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటం మణస్వామి ఆలయంలో గురువారం టిటిడి ఆధ్వర్యంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. టిటిడి ఆగమ అడ్వైజర్ శ్రీనివాస చార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణ ప్రసాద్ బట్టర్, రమేష్‌బాబు, కృష్ణమూర్తి, ధనుష్ సాంప్రదాయబద్ధంగా నియమ నిష్ఠలతో ఉదయం ముత్య పు పందిరిపై శ్రీవారు ఊరేగింపు నిర్వహించారు. సాయంత్రం సింహ వాహ నాలపై నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఇన్స్‌పెక్టర్ దిశంత్ కుమార్, ఆలయ సిబ్బంది నగేష్, నాగరాజు, భక్తులు పాల్గొన్నారు.

వెంకటరమణ స్వామిని ముత్యపు పందిరిపై ఊరేగిస్తున్న అర్చకులు

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అనుమానాస్పద స్థితిలో ఇద్దరు మృతి చెందిన సంఘటన గురువారం మదనపల్లెలో వెలుగు చూసింది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్, ఎల్ఎన్ నగర్, జియాగూడకు చెందిన రాజపుత్ కరమ్ సింగ్ కుమారుడు దీపక్ సింగ్(33) మదనపల్లె, సిటిఎం రోడ్డు మీసేవ ఈదురుగా ఉన్న గొల్లపల్లి రింగ్ రోడ్డులోని ఓ టీ దుకాణంలో కొంతకాలంగా టీ మాస్టర్ పనిచేస్తున్నాడు. స్థానిక గొల్లపల్లి సమీపంలో ఓ రూమును అద్దెకు తీసుకుని ఒంటరిగా నివాసముంటున్నాడు. బుధవారం విధులకు వెళ్లలేదు. గురువారం కూడా పనికి రాకపోవటంతో యజమాని అతని రూము వద్దకు వెళ్లి చూడగా అతను చనిపోయి శవమై పడి ఉండటం చూసి పోలీసులకు సమాచారం అందించాడు. సిఐ రామచంద్ర, ఎస్ఐ రహీం, ఎఎస్ఐ రమణ సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. మృతికి గల కారణాలు తెలియకపోవడంతో అనుమానస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తంబళ్లపల్లెలో ఆటో డ్రైవర్..

నాగేశ్వర్ నాయక్ (ఫైల్ ఫొటో)

తంబళ్లపల్లె మండలం, బండ్రేవు ప